# శ్రీరామ దేవాలయ పోషణదాత

**టాన్ శ్రీ డత్తో కే.ఆర్. సోమసుందరమ్** గారి
విశేషమైన ముందు పలుకులు

ఈప్రాంతములో నివసించే హిందువులలో అధిక ప్రజలు శ్రీరామ భగవంతుని భక్తులు, వారు శ్రీరాముని కొలిచేవారు, మరియు యీ భక్త జనులకు శ్రీవారి ఆశీస్సులు పొందు విధంగా **1974**వ సంవత్సరమున శ్రీరామ ఆలయము నిర్మాణించి **1989**-వ సంవత్సరమున మహా కుంభాభిషేకము జరుపబడినది.

దేవాలయ సన్నిదిలో శ్రీరామ లక్ష్మణ, ఊర్వశి, శ్రీ హనుమాన్ మరియు శ్రీ వినాయక గుడియును, ప్రస్తుతము శ్రీ మాహా మారియమ్మ గుడి కట్టుట పనులు జరుగుతున్నవి. రానున్న **2015** వ సంవత్సరమున మాహా కుంబాభిషేకము జరుగనున్నది.

శ్రీరామ దేవాలయము సన్నిదిలో మరొక విశేషమైన వైభవము జరుపుటకు పలు ఏర్పాట్లు జరుగుతున్నవి ఇది ముఖ్యంగా శ్రీరాముని చరిత్ర పూర్వక సంబందమయిన శ్రీరామ కావ్యయములు, సిద్దాంతములు, తత్వములు, మొదలుగునవి **96** నల్లని రాయలపై చెక్కి వాటిని ప్రజలకు ప్రదర్శించుటకు శ్రీరామదేవాలయ ప్రధాన మండపము చుట్టు పెట్టి అవి తరతరాలుగా శ్రీరామ చరిత్ర ప్రదర్శనశాలగా స్థిరంగా ఉండుటకై నిర్మించడమైనది.

యీ దేశములో అతిపెద్ద దేవాలయముగా అమరియున్న శ్రీరామ దేవాలయము తూర్పు ఆసియా దేశములో పలు శతాబ్దములుగా శ్రీరాముని యొక్క సిద్దాంతములు స్థిరపడియున్నవి.

శ్రీరాముని జీవిత చరిత్రము, మరియు శ్రీరాముని పరిపాలన సంబంద విషయములు అందరికి తెలిసియున్నను ఇది రాబోవు కాల సంతతికి శ్రీరామ చరిత్రము తెలుసుకొనే విధంగా చరిత్ర పూర్వకమైన చరిత్ర ప్రదర్శనశాల పెట్టుటకై ఏర్పాట్లు చేసియున్నది. ఈ దేవాలయమునకు భక్తులు విచ్చేసి అచ్చట పూజలు పురస్కారములు చేసుకొనటమేకాక, చుట్టు ప్రయాణ యాత్రికులకు ఎంతో కుతూహలమైనదిగా ప్రకృతి నిండిన పచ్చతోరణముతో నిండియున్న కొబ్బరితోటలు అందమైన వాతావరనము మరి ఎంతో హాయిని కల్పించగల చక్కని స్థలముగా ఎదురు చూడవచ్చును.

పై శ్రీరామ దేవాలయము దేశీయ భూమి ఆర్థిక సహకార సంఘ నిర్వాహణలో ఉంటున్నది.